# కర్నూలు | నంద్యాల వార్త

6 సెప్టెంబర్ 2025 | శనివారం | పేజీలు 4


## సి.ఎం.చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి



**తుగ్గలి,సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నగిరి గ్రామ సమీపంలోని దక్షిణ భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన అశోక్ శిలా శాసనాలను రూ.90లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా స్తానిక కాంట్రాక్టర్ దశరథరామిరెడ్డి, శిలా శాసనాల పర్యవేక్షకులు బసవన్న, బాబు, టిడిపి నాయకులు, అధికారులు ఎమ్మెల్యే శ్యామ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు దక్షణ భారతదేశంలో అశోక శిలాశాసనాలు ఎంతో చరిత్రాత్మక శాసనాలు అని ఇక్కడికి వచ్చే పర్యాటకులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో సి.ఎం.చంద్రబాబునాయుడు సక్సెస్ అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇంజనీరు వెంకటేష్, టిడిపి నాయకులు తుగ్గలి నాగేంద్ర, పగిడిరాయి ఈశ్వర్‌రెడ్డి, మనోహర్‌చౌదరి, తిమ్మయ్య చౌదరి, వెంకటపతి, మిద్దె వెంకటేష్ యాదవ్, శివరాముడు, బీసీ వెంకటస్వామి, చంద్రశేఖర్‌యాదవ్,తిరుపాల్‌నాయుడు, అప్పా వేణుగోపాల్, బత్తిన దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## టమోటా వద్దు తీసుకొని వెళ్ళండి..!

**: దళారుల దందాకు బలవుతున్న టమోట రైతు**
**: రూ50లకు కూడ వద్దని వెనక్కి పంపిన దళారులు**
**: పారవేసి వెళ్లిన రైతులు**
**: న్యాయం చేయాలని అన్నదాతల మొర**

**ప్యాపిలి సెప్టెంబర్5ప్రభాతవార్త:** వ్యవసాయ సాగు రైతులకు ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్న విధంగా మారింది. పంటలు వచ్చే వరకు ఎదురు చూపు చూడటం, పండిన పంటను అమ్ముకోవడం కత్తి మీద సాములా మారింది. టమోట రైతుల పరిస్థితి మరి ఘోరంగా ఉంది. ఎప్పుడు ధర ఉంటుందో, ఎప్పుడూ పాతాళానికి పడిపోతుందో తెలియక అయోమయ పరిస్థితి ఏర్పడింది. నిన్న, మొన్నటి వరకు 900 రూపాయలు పలికిన టమోటను చివరకు 50 రూపాయలకు తీసుకొమ్మని రైతులు అడుకున్న ప్పటికి వద్దని దళారులు వెనక్కి పంపడంతో మార్కెట్ లో టమోట ను పారవేసి వెళ్లిన అన్నదాత ఆవేదన వర్ణాతీతం. మండలంలోని వెంగళాంపల్లి గ్రామానికి చెందిన వేల్పుల సుధాకర్ అనే రైతు గత నెల రోజుల నుంచి దళారులకు టమోటను విక్రయిస్తు న్నారు. వేలంపాటలో టమోటోగంపలు తగ్గించి పాడడంతో పాటు, పాడిన టమోట డబ్బులలో 50 రూపాయలు తగ్గించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం తీసు కొని వెళ్ళిన టమోటను కనీసం 60 రూపాయలకు తీసుకోవాలని వేడుకున్న సరుకును వెనక్కి తీసుకు వెళ్లాలని చెప్పారని వాపో యారు. నెల రోజుల నుండి దోపిడీ చేశారని రైతు గొడవపడి టమోటా పండ్లను మార్కెట్లోనే కింద పారవేసినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ అధికారులు స్పందించి కనీసం రవాణా, కూలీ ఖర్చులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు...



## అటవీశాఖలో.. అవినీతి దందా..!

- చెక్‌పోస్టుల దగ్గర నెలమామూలు వసూలు చేస్తున్న సిబ్బంది
- నలుగురుని తొలగించే ప్రయత్నంలో అటవీశాఖ..?



**ఆత్మకూరు,సెప్టెంబర్05, ప్రభాతవార్త:** అటవీశాఖలో వాహనదారుల నుంచి తనిఖీల పేరుతో వేలలో అవినీతి దందా ఉపందుకుందని చెప్పవచ్చు. చెక్‌పోస్టుల దగ్గర నెలమాములు వసూలు చేస్తున్న సిబ్బంది తీరుపై ఫిర్యాదు దారులు అటవీశాఖపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫోన్‌ఫేల ద్వారా రాత్రి వేళ సమయంలో వాహనాల తనిఖీలతో ఈ దాందా కొనసాగుతున్నట్లు సమాచారం. ఇటివలే కాలంలో బైర్లూటి చెక్‌పోస్టు దగ్గర విధులు నిర్వహిస్తున్న క్రింది స్థాయి సిబ్బందిపై కొందరు ఫిర్యాదు దారులు అవినీతి అక్రమాలపై అటవీశాఖ అధికారులకు ఆధారాలతో సహా అందించడంపై వెంటనే సిబ్బందిని పిలిచి వాల సెల్‌పోన్‌లు తనీఖీలు చేయగా ఓ ఆవుల యాజమాని దగ్గర వేల రూపాయాలు తమ ఫోన్‌పేకు రావడంపై అందరికి ఆచార్యానికి గురి చేసింది. అటవీశాఖలో జరుగుతున్న కోట్ల అవినీతి దందాపై ఇదివరకే స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆశాఖ అధికారులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసిన సందర్బాలు ఎన్నో ఉన్నాయి. వాహనదారుల నుంచి పర్యావరణం ప్లాస్టిక్ నిషేదం అధిక స్పీడ్ పేరుతో తనీఖీలు చేస్తూ అక్రమ వసూలకు పాల్పడుతున్న అటవీశాఖ అధికారుల తీరుపై ఇది వరకే శ్రీశైలం నియోజకవర్గ ప్రజలు అగ్రహాం వ్యక్తం చేసిన సందర్బాలు ఎన్నో ఉన్నాయి. శ్రీశైలం మహా పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తుల వాహనాల నుంచి అక్రమ వసూలకు రాత్రి వేళ సమయంలో పాల్పడుతున్నారనే విషయాని ప్రజాప్రతినిధి తెలుసుకోని అక్కడ ఆకశ్మిక తనీఖీ చేయడంపై అటవీశాఖలో జరుగుతున్న అవినీతి దందా ఎక్కడా బయట పడుతుందో అనే భయంతో నిజాని కప్పిపుచ్చి ఆ ప్రజాప్రతినిధిపై తప్పుడు ఆరోపణలు చేశారు. ప్రజలకు కళ్లకు కటిన్నట్లు కనిపిస్తునే ఫోన్‌పేల ద్వారా బయట పడిన అవినీతి దందాలపై అటవీశాఖ అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదు అనేది అర్ధం కావడం లేదు. 8 సిబ్బంది చెక్‌పోస్టుల దగ్గర అక్రమ




వసూలకు పాల్పడుతున్న అవిషయం అటవీశాఖ అధికారులు ఎందుకు రహస్యంగా ఉంచారు అనే విషయం నేటికి తెలియడం లేదు. చెక్‌పోస్టుల దగ్గర అటవీశాఖలో జరిగే స్మగ్లింగ్‌పై తనీఖీలు చేసి అడవి సంపదను వన్యప్రానుల సంరక్షణను కాపాడాల్సిన బాధ్యత అటవీశాఖ అధికారులపై ఉంది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన అవినీతి అక్రమ దందా కొనసాగుతునే ఉంది. కర్నూలు - గుంటూరు జాతీయ రహదారి కావడంతో అటవీశాఖ అధికారులకు మరింత అవినీతి అక్రమ దందా చేసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. అధికారుల కళ్లు కప్పి అక్రమ వసూలకు పాల్పడుతున్న క్రింది స్థాయి సిబ్బందిపై అటవీశాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారా లేదా విషయం నేటికి తెలియడం లేదు. మరో నలుగురు సిబ్బందిపై అటవీశాఖ ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నట్లు మరో సమాచారం తెలిసింది. అటవీశాఖలో చెక్‌పోస్టుల దగ్గర జరుగుతున్న అక్రమ వసూల దందాపై అటవీశాఖ అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్ధకం కానీ పరిస్థితి నెలకొంది. కోట్ల కుంభకోణం జరిగిన అవినీతిని మాత్రమే బయటపెట్టారే తప్పా లక్షలో, వేళలో జరుగుతున్న అవినీతిని వెలికి తీయడంలో రాష్ట్ర అటవీశాఖ విజులెన్సు విభాగం అధికార యంత్రాంగం కనుచూపు మేర చెక్‌పోస్టుల దగ్గర జరుగుతున్న దందాలపై తనీఖీలు మరిచారని వాహనదారులు వాపోతున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో నెలకొన్న చెక్‌పోస్టులు రాష్ట్ర అధికారులు తనీఖీలు చేయడంఓ విఫలం కావడంతోనే ఈ అక్రమ వసూల దందా మూడు పువ్వులు ఆరు కాయాలుగా ఎద్దేచ్ఛగా కొనసాగుతున్నట్లు తెలుసు_ంది. అటవీశాఖలో జరుగుతున్న అవినీతి అక్రమ దందాలపై ఉన్నతాధికారుల నుంచి క్రింది స్థాయి అధికారుల వరకు అటవీశాఖ విజులెన్సు విభాగం అధికారులు చర్యలు తీసుకుంటారా లేక చూసి చూడన్నట్లు వదిలివేసి వెళ్తారా అనే విషయం తెలియాల్సి ఉంది. ప్రతి సంవత్సరం వన్యప్రానుల సంరక్షణ పర్యావరణం అంటూ పెద్దపులి పేరుతో కోట్లాది రూపాయాలు ఖర్చు చేస్తున్న అటవీశాఖ అధికారుల అవినీతిపై ఉన్నతాధికారులు మౌనం పాటిస్తున్నారు తప్పా చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. ప్రస్తుతం ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో కర్నూలు - గుంటూరు, శ్రీశైలం, దోర్నాల రహదారిపై చెక్‌పోస్టుల పేరుతో అక్రమ వసూలకు పాల్పడుతున్న సిబ్బందిపై అటవీశాఖ ఉన్నతాధి కారులు చర్యలు తీసుకుంటారా లేక దందాలు చేసేవారిని ప్రోత్సహిస్తారా అనే వారిని వేచి చూద్దాం.

## రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

**: మరొకరికి గాయాలు కేసు నమోదు**

**చిప్పగిరి, సెప్టెంబర్,05,ప్రభాతవార్త:** మండల కేంద్రం చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో గురువారం రాత్రి 10 గంటల సమయంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఆలూరు కు చెందిన కటికే అక్బర్ 34 మృతి చెందాడు. చిప్పగిరి గ్రామానికి చెందిన ఇబ్రహీం కు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆలూరు కు చెందిన కటికే అక్బర్ గుంతకల్లుకు పోయి పనులు ముగించుకొని సొంత ఊరు ఆలూరు కి ద్విచక్ర వాహనంలోవస్తున్న సమయంలో చిప్పగిరి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో చిప్పగిరికి చెందిన ఇబ్రహీం ద్విచక్ర వాహనంలో ఆలూరు నుంచి చిప్పగిరి వస్తుండగా రెండు బైకులు ఢీకొన్నాయి. చిప్పగిరికి చెందిన ఇబ్రహీం స్వల్ప గాయాలతో బయటపడగా ఆలూరు కుచెందిన అక్బర్ కొన ఊపిరితో ఉండగా 108 వాహనంలో ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ మృతి చెందాడు. బైకులు పై వెనక ఉన్న ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతుడు అక్బర్ కు భార్య ఒక కూతురు ఉండగా భార్య రెండో కాన్పుకు గర్భవతిగా ఉన్నట్లు ఆయన బంధువులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ఇక్కడ..ఆగింది.. అక్కడ ఒరిగింది ..!

**- కాలం చెల్లిన బస్సులతో ఉచిత బస్సు ప్రయాణాలతో మహిళల పాట్లు ..!**
**- నియోజకవర్గ కేంద్రమైనా .. ఆర్టీసి డిపోకు నోచుకోని కోడుమూరు**

**కోడుమూరు,సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు ప్రధాన రహదారిలో ఊరు దాటలేక .. ఇక్కడ ఆర్టీసి బస్సు అలిసి పోయాను.. తోయండి అన్నట్లుగా ఆగిపోయింది. ఇలాంటి బస్సే మరో చోట గమ్యస్థానం చేరుకోకుండానే అదుపుతప్పి పొలం గట్లలోకి దూసుకుపోయ్యింది. ఈ బస్సులో ఏర్పడ్డ ప్రాబలంతో డ్రైవర్ చాకచక్యంతో బస్సును పక్కకు నెట్టి ప్రయాణీలకు ప్రాణాలను కాపాడారు. ఇలా రోడ్డు పక్కన ఒరిగిన బస్సు వల్ల దేవుడి దయతో బస్సులో ప్రయణం చేస్తున్న ప్రయాణీకులు సురక్షితంగా బయటపడ్డారు. ఇలా ఆర్టీసి ఉన్నతాధికారులు కాలం చెల్లిన బస్సులను గమ్యస్థానాలకు పంపిస్తున్నడంతో ఆ బస్సులల్లో ప్రయాణించే ప్రయణీకులు గమ్యస్థానాలకు ఎప్పుడు చేరుకుంటామో తెలియని పరిస్థితులు తలెత్తడం గమనార్హం. అంతే గాక కూటమి ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు సౌకర్యాలపై అంతటా పెదవిరుస్తున్నారు. కోడుమూరు ప్రాంతంలో తుప్పుపట్టిన బస్సులు,ఎక్కడ పడితే ఆగిపోయే కాలం చెల్లిన బస్సు సర్వీసులను తిప్పుతున్నడంతో మహిళా ప్రయాణీకులంతా కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతున్నారు. ఇలాంటి బస్సులతో ఉచిత ప్రయాణాలను ఎలా చేయాలని కూడా మహిళలు ప్రశ్నిస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణాలు ప్రారంభంలో మహిళలు సురక్షిత ప్రయాణాలు చేసేందుకు కొత్త బస్సులతో పాటు, బ్యాటరీ బస్సులతో గ్రామాలల్లో ప్రయాణిస్తాయని ఎంతో ఆర్భాటం చేశారు. అయితే ఆచరణలో ఇప్పటి వరకు కోడుమూరు పరిధిలో కొత్త బస్సులను ఎరుగడం లేదన్న విమర్శలను ఆర్టీసి ఉన్నతాధికారులు మూటకట్టుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఆర్టీసి డిపోలున్నా ఇక్కడ మాత్రం ఆ సౌకర్యం లేక పోవడం శోచనీయం. దీంతో ఇతర ప్రాంతాల డిపోల నుంచి కోడుమూరు ప్రాంతంలో బస్సు సర్వీసులను నడుపుతున్నారు. ఆ డిపో ప్రాంతాలకు మాత్రం అక్కడి ఆర్టీసి అధికారులు మంచి కండీషన్ గల బస్సులను నడిపిస్తూ ఇక్కడ మాత్రం కాలం చెల్లిన బస్సులను పంపిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఏది ఎమైన కూటమి ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత ప్రయాణాలకు ఇబ్బందుల్లేకుండా ప్రయాణాలు చేసేందుకు కొత్త బసు్స సర్వీసులను ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు.






## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సౌకర్యాలు సవ్యంగా ఉండాలి : మంత్రి టి.జి భరత్

**కర్నూలు, హాస్పిటల్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కి అన్ని సౌకర్యాలు సవ్యంగా ఉండాలని పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీ ల అభివృద్ధి పనుల సమీక్ష సమావేశము లో పేర్కొన్నారు. శుక్రవారం సాయంకాలం మెడికల్ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్ ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ఆసుపత్రిలో వెహికల్ పార్కింగ్ ఈనెల 30 తారీఖు లోపల, ట్రాలీ ట్రాక్ ను అక్టోబర్ 15 లోపల పూర్తి చేయాలని ఏపీఎంఐడీసీ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని సిటీ స్కాన్ ను పి పి పి మెయింటెనెన్స్ కు ఇవ్వాలని ఇప్పుడున్న 135 సీసీటీవీ కెమెరాలకు అదనంగా అవసరమైన చోట పది కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఆక్సిజన్ పైప్ లైన్లను త్వరగా ఏర్పాటు చేసుకోవాలని, బయో వేస్ట్ డిస్పోజల్ ను రూల్స్ ప్రకారం చేయించాలని, అగ్నిమాపక యంత్రాలను కండిషన్లో ఉంచుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు మందులు బయట



కొనమని డాక్టర్లు వ్రాయకుండా ఆదేశించాలని సూపరిండెంట్ను ఆదేశించారు. ఐరన్ స్క్రాప్ ను త్వరగా డిస్పోస్ చేసే చర్యలు, ఆస్పత్రిలో జంగల్ క్లియరెన్స్ చర్యలు వెంటనే చేయాలని జంగల్ క్లియరెన్స్ చేయటానికి జెసిబిలను గంటల ప్రకారం మాట్లాడుకుని పనులు పూర్తి చేయాలని ఏపీఎస్ఎంఐడిసి వారిని ఆదేశించారు. ఆపరేషన్ థియేటర్లో సమస్యలు, క్రిటికల్ కేర్ కు అవసరమైన విషయాలు నాకు రాతపూర్వకంగా తెలియజేసిన విజయవాడలో సంబంధిత అధికారులతో మాట్లాడి చేయిస్తానని మంత్రి టి జి భరత్ తెలియజేశారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతిరోజు దాదాపు 1000 మంది అవుట్ పేషెంట్లు రావడం పెరిగిందని, పందుల సమస్య కూడా ఉన్నదని మంత్రి దృష్టికి తీసుకుని వచ్చారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విశ్వేశ్వర్ రెడ్డి ని ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ మరియు హాస్టల్లో ఉన్న కుక్కలకు స్టెరిలైజేషన్ ఆపరేషన్లు చేయించి వాటిని బయట వదిలిపెట్టాలని ఆదేశించారు. కుక్కలు, పందులు ఆసుపత్రిలోకి రాకుండా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన 80కోట్ల రూపాయల కు అవసరమైన యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఇచ్చే చర్యలు వెంటనే చేపట్టాలని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి రావలసిందిగా క్యాన్సర్ ఆస్పత్రి సూపరిండెంట్ ప్రకాష్ ను ఆదేశించారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ అధికారులు మరియు హాస్పిటల్ దెవలప్మెంట్ కమిటీ మెంబర్లు కూర్చుని సమస్యలను చర్చించుకొని తన దృష్టికి తీసుకొని రావలసిందిగా మంత్రి ఆదేశించారు. ఈ సమావేశానికి హాజరయ్యే ముందు పుల్లారెడ్డి డెంటల్ కాలేజ్ వారు హాస్పిటల్ కు అవసరమైన 10 స్ట్రెచర్లు మంత్రి టి.జి.భరత్ చేతుల మీదుగా ( దాదాపు 80 వేల రూపాయలు విలువ కలిగినవి అందించారుఈ సమావేశానికి జి జి హెచ్ సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, కంటి ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, క్యాన్సర్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రకాష్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డాక్టర్ వెంకటరమణ, జి జి హెచ్ అడ్మినిస్ట్రేటర్ హిందూ సుబ్రహ్మణ్యం, డిపిఎం ఉమా, మలేరియా ఆఫీసర్ నూకరాజు,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ భాస్కర్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ జెఫరుల్లా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ శివ బాల,హాస్పిటల్ దెవలప్మెంట్ కమిటీ మెంబర్లు ప్రదీప్, పద్మజ, ప్రవీణ్ మొదలగువారు హాజరయ్యారు.

## సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులది.. కీలక పాత్ర

**- విద్యాబోధనలో ఉన్న తృప్తి మరే ఉద్యోగంలో లేదు**
**- రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోంది**







**కర్నూలు విద్య 05 సెప్టెంబర్, ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం ద్వారా సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భ ంగా గురుపూజోత్సవం-2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతి నిధులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించి భారత రాష్ట్రపతిగా సేవలు అందించి భారతరత్నగా కీర్తింపబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయులను గౌరవించుకోవాలన్న ఉద్దేశ్యంతో 1962 నుండి సెప్టెంబర్ 5వ తేదిన ఉపాధ్యాయ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. తల్లి తండ్రి తర్వాత గురువును పూజించే సంప్రదాయం అనాదిగా వస్తోందని ఈ సంప్రదాయం తరతరాలకు వర్ధిల్లాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బడిఈడు పిల్లలందరిని బడిలోనే చేర్పించాలనే అంశంలో కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే ముందుందన్నారు. విద్యాబోధనలో ఉన్న తృప్తి మరే ఉద్యోగంలో లేదని తాను కూడా టీచరు కావాలని బీఈడీ చేశానని తర్వాత మరో ఉద్యోగంలో చేరినందువల్ల ఉపాధ్యాయుడిని కాలేకపోయానని తెలిపారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఎంపీ లాడ్స్ నిధుల నుండి కర్నూలు నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలకు రెండు కంప్యూటర్లు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు ఇచ్చిన స్ఫూర్తి, క్రమశిక్షణ విలువలతో కూడిన విద్య వల్ల తాను 45ఏళ్లకే ఎంపి స్థాయికి చేరుకున్నానన్నారు. 15ఏళ్ల క్రితం తాను లెక్చరర్‌గా పనిచేశానని విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయల పాత్ర ఎంత కీలకమో తనకు తెలుసునని ఎంపీ తెలిపారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులు, మార్గదర్శకులు అని కొనియాడారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అని పెద్ద స్థానాన్ని గురువులకు ఇవ్వడం జరిగిందని ప్రతి ఒక్కరూ గురువులను గౌరవించాలని ఎమ్మెల్యే సూచించారు. మట్టిలోని మాణిక్యాల విద్యార్థులను వెలికి తీసేది ఉపాధ్యాయులేనని శిలలను శిల్పాలుగా తీర్చిదిద్దే శిల్పుల వంటి వారు ఉపాధ్యాయులు అని ఎమ్మెల్యే ప్రశంసించారు. డీసీఎంఎస్ ఛైర్మెన్ నాగేశ్వరరావు యాదవ్, డీఈఓ శామ్యూల్ పాల్, జడ్పీ సీఈఓ నాసరరెడ్డి సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమని ప్రశంసిస్తూ ప్రసంగించారు. అనంతరం 31మంది ఉపాధ్యాయులను, 14మంది ఇంటర్మీడియట్ అధ్యాపకులను కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానించారు.

## గురుపూజోత్సవంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

**: ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎంపీ**




**కర్నూలు సెప్టెంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రెండు కంప్యూటర్లను కేటాయిస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు...ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత బాషా తో కలిసి ఆయన పాల్గొన్నారు...కార్యక్రమంలో భాగంగా ముందుగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించిన ఎంపీ, అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ తోనే తాను ఎంపీని ఆయనన్నారు...ఉపాధ్యాయుడిగా పని చేసిన తనకు టీచర్ల సమస్యలు తెలుసని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు...ఇక రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు...ఈ కార్యక్రమంలో పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, డీఈఓ శ్యామ్యూల్ పాల్, జెడ్పి సీఈఓ నాసర రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...



# ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త;**
ఆదోని లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను స్థానిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ గోపీనాథ్, ప్రసాద్‌రావు, అధ్యక్షులు ధర్మారెడ్డి, కార్యదర్శి శ్రీనాథ్‌గుప్తా, విశిష్ట అతిథి ఓంప్రకాష్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా ప్రపంచంలోనేగాక మనదేశానికి రాష్ట్రపతిగా వ్యవహరించి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి వనపరాజు, విశిష్ట అతిథి ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**- మిల్టన్ గ్రామర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో....**
ఆదోని పట్టణంలోని మిల్టన్ గ్రామర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకున్నారు.




ముందుగా పాఠశాల కరస్పాండెంట్ హెచ్.రమేష్‌బాబు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ హెచ్.రమేష్‌బాబు మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ ప్రతిక్షణంలోనూ అతను ఏదో కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడన్నారు. అతను నేర్చుకున్న ప్రతి అంశం వెనుక గుప్తగా ఒక గురువు దాగి ఉంటాడన్నారు. అలాగే జీవితంలో ప్రతిఒక్క విద్యార్థి గురువును దైవంగా భావించాలని సూచించారు. మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని తెలియజేస్తూ పెద్దలను తల్లిదండ్రులను, గురువులను కచ్చితంగా గౌరవించాలని విద్యార్థులకు తెలియజేశారు. ప్రతిఒక్కరూ సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాజు, పాఠశాల సీఈఓ బి.వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ హెచ్‌ఎంగా రామ్మోహన్

**- జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న హెచ్‌ఎం**



**మంత్రాలయం, సెప్టెంబరు5, ప్రభాతవార్త;**
మండల పరిధిలోని మాధవరం గ్రామంలో హెచ్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న రామ్మోహన్ ఉత్తమ హెచ్‌ఎంగా ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, డీఈఓ శామ్యూల్‌పాల్ చేతులమీదుగా శుక్రవారం అవార్డును అందుకున్నారు. హెచ్‌ఎం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. హెచ్‌ఎంకు ఉత్తమ అవార్డు రావడంతో మండల ఎంఈఓలు మొయినుద్దీన్, రాఘన్న, తోటి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

## రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**ఆస్పరి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :**
రైతుల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ బొజ్జమ్మ, రాష్ట్ర మహిళా నాయకురాలు వైకుంఠం జ్యోతి, ఆలూరు టిడిపి మాజీ ఇన్చుఆర్జ్ వైకుంఠం శివప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో దినసరి టమోటా, కూరగాయల మార్కెట్‌ను నూతన కాంట్రాక్ట్ బాట తిక్కయ్య, చేపటి కూరగాయలమార్కెట్‌ను వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతు బిల్లేకల్లు మార్కెట్ చుట్టు ప్రక్కల గ్రామాలకు అనువుగా ఉందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాయంత్రం త్వరగా మార్కెట్ సవాలు పెట్టి రైతులు సకాలంలో ఇంటికి చేరేలా, వ్యాపారస్తులకు కూడా సకాలంలో వివిధ ప్రాంతాలకు చేరే విధంగా చూడాలని వారు తెలిపారు. ముందుగా నాయకులకు భాణ సంచా కాలుస్తూ ఘన స్వాగతం పలికారు అనంతరం వారికి శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు, సొసైటి మాజీ డైరెక్టర్ కృష్ణ, ఎంపిటిసి నరసప్ప, మాజీ సర్పంచ్ సంజమ్మ, జనసేన మండల కన్వీనర్ అరవిందు, దేవనకొండ మాజీ జడ్పిటిసి ఉచ్చిరప్ప, కన్వీనర్ విజయ్‌బాస్కర్‌గౌడ్, జీవన్‌కుమార్, గోవిందు, సంజన్న, ఈరన్నఆచారి, నాయకులు నర్సిరెడ్డి, శేషిరెడ్డి, రామాంజనేయులు, కృష్ణమూర్తి, మునిస్వామి పాల్గొన్నారు.

## వ్యవసాయ మోటర్ల దొంగల బెడదతో.. బెంబేలెత్తి పోతున్న రైతులు

**: ఆత్మకూరు డివిజన్‌లో మాయమవుతున్న వ్యవసాయ మోటర్లు, స్టాటర్లు**




**ఆత్మకూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముష్టపల్లె గ్రామంలో కౌలు రైతు శివాజీనాయక్ కు చెందిన వ్యవసాయ మోటర్‌ను ఇద్దరు వ్యక్తులు అపహరించుకొని బైక్‌పై తీసుకెళ్తుండగా రైతులు వెంబడించి దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. సిద్దాపురం చెరువు నుంచి కరివేనకు వెళ్లే నీటి కాల్వకు మోటర్ బిగించుకొని శివాజినాయక్ పంటకు నీళ్లు పట్టుకుంటాడు ఇప్పటికే రెండు మోటర్లను చోరీ చేయడంతో తరచూ పొలం దగ్గరకు వచ్చి వెళ్తూ వారి కదలికలు గమనిస్తూ అప్రమత్తంగా ఉన్నాడు. అయిన దొంగలు శివాజీ నాయక్ కళ్ళు కప్పి మోటర్‌ను అపహరించుకొని వెళ్తున్న సమయంలో రైతు వారిని గుర్తించి అడ్డగించగా వారు కత్తి చూపించి చంపేస్తామని బెదరించి బైక్‌పై మోటర్‌ను తీసుకొని పరారైయ్యారు. దొంగలు అతివేగంగా వెళ్తూ ప్రమాదవశాత్తు సైడ్ కాలువలోకి పడిపోయారు. మోటర్ కాళ్ళ మీద పడి గాయాలు కావడంతో వారు రైతుకు అక్కడే దొరికిపోయారు. గ్రామస్తుల సహాయంతో ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందించగా వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆత్మకూరు డివిజన్‌లో ప్రతి రైతు దొంగల భారీన పడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంటలకు పెట్టిన పెట్టుబడి భారం పెరగడంతో గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడి రాక రైతులు కుదేలవుతున్న తరుణంలో ఈ మోటర్ దొంగలు గుదిబండగా మారారు. పోలీసులు ఇటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని మళ్లీ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రైతు శివాజీ నాయక్ కోరారు.

## రైతు సేవా కేంద్రాలలో రైతులకు యూరియా పంపిణి

**: పోలీసులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది సహకారంతో**



**ఆత్మకూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**
రైతు సేవా కేంద్రాలలో రైతులకు యూరియా పంపిణి చేయడం జరిగిందని ఇంచార్జీ వ్యవసాయ సహాయ సంచాలకులు హేమలత, ఆత్మకూరు సిఐ రాములు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గ్రామాలలో పోలీసు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది సహకారంతో 119.7 టన్నుల యూరియా పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిన్నాపురం 23.94, సిద్దాపురం 23.94, కురుకుంద 23.94, కొట్టాలచెరువు 11.97, కృష్ణాపురం 11.97, శ్రీపతిరావుపేట 11.97, వడ్లరామాపురం 11.97 టన్నుల యూరియా పంపిణి చేయడం జరిగిందన్నారు. పోలీసుల పర్యవేక్షణ సమన్వయంతో ఎక్కడ ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా సక్రమంగా రైతులకు యూరియా పంపిణి చేశామని తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా మిలాదున్ నబి వేడుకలు

**హోళగుంద, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన హోళగుంద లోని శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. మిలాదున్ నబీ పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని మహమ్మదీయ మస్జిద్ నుంచి, మిలాద్ ఉన్ నబీ కమిటీ ముత్తవల్లి ఫక్రుద్దీన్ సాబ్,శాలి ఫజల్ సాబ్,శాలి మస్తాన్, షబ్బీర్, శాలి రహంతుల్లా, బి టి ఖాసీం, ఖలందర్, అదేవిధంగా స్థానిక నురాని మస్జిద్ నుంచి దూదేకుల నూర్ భాషా సంఘం ముతవల్లి కబీర్ సాబ్,సనవుల్ల, హుస్సేన్ పీరా, వీరన్న అధ్యక్షతన చిన్నారులు,కమిటీ సభ్యులు, పెద్దలందరు కలిసికట్టుగా ర్యాలీ చేపట్టారు. బస్టాండ్ నందు మోలానా కబీర్ సాబ్, టిప్పు సుల్తాన్ లు మహమ్మద్ ప్రవక్త సర్వమానవాళికి బోధించిన విషయాలను ప్రసంగించారు. మహమ్మద్ ప్రవక్త ఇస్లామీయ క్యాలెండర్ ప్రకారం రబీవ్వుల్ అవ్వల్ మాసం 12 వ తేదీన మక్కా నగరంలో జన్మించారని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త శాంతి, పరమత సహనం, తల్లిదండ్రులు, పెద్దలపట్ల గౌరవం, పేదల పట్ల దానగుణం, దయ, కరుణ, త్యాగనిరతితో ప్రతి ఒక్క మానవుడు తన జీవితం కొనసాగించాలని బోధించిన మహిమాన్వితుడు మహమ్మద్ ప్రవక్త అని అన్నారు. ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త బోధించిన మార్గంలో నడుచుకొని సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. హబీబుల్లా, కైఫ్, టిప్పు, వలి భాష, మహబూబ్ బాషా, జావిద్, మోలా సాబ్, హుస్సేన్ పీరా, సుభాన్, జిలాన్, దాదావలి, సాబ్ హుసేని, శాలి అమాన్,యువత, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**ఆళ్ళగడ్డ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:**
భారతరత్న డాక్టర్.సర్వేపలి ఓల రాధా కృష్ణన్ జయంతిని పురస్కారించుకొని ఉపాధ్యాయ దినోత్సవ సంధర్భంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్ళగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి. అమీర్‌బాషా మినీ థియేటర్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు భార్గవరామయ్య, సలావుద్దీన్, రామకృష్ణ, నాగరాజు, లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, జనార్ధన్, పోల్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటరాముడు, లక్ష్మినారాయణరెడ్డి, రామ్‌నాథ్‌రెడ్డి, సుబ్బారెడ్డిలు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు ఉపాధ్యాయుడిగా తత్వవేత్తగా, రచయితగా, ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా దేశ విదేశాలలో భారతజాతి గౌరవాన్ని విస్తరింప జేసిన మహా పురుషుడు అని వారు కొనియాడారు. ఆయన చరిత్ర ఉపాధ్యాయులకు ఆదర్శమని వారు తెలిపారు.

## గోనెగండ్లలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు వేడుకలు

**గోనెగండ్ల, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గోనెగండ్లతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు (మిలాద్ ఉన్ నబి) వేడుకలను ముస్లీంలు ఘనంగా జరుపుకున్నారు.ఉదయం నుంచి ఆయా గ్రామాల మసీదుల దగ్గర ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు జరుపుకొని గ్రామంలో పురవీధుల గుండా ప్రవక్తకు చెందిన భక్తి గీతాలను అలపిస్తు ప్రవక్తకు గుర్తుగా జె ండాతో ర్యాలీ నిర్వహించారు.ఆయన చూపిన ధర్మ సూత్రాలను వివరించారు. ప్రభుత్వ ఆసుప త్రిలో రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో ఏలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. దరగల మాబు,దరగల కాజా,రహింబాషా, షఫిబాషా, ఉసేని, యూసుఫ్, నజీర్అహ్మద్, రహింబాషా, మహబుబ్‌భాషా, హనీఫ్. మన్‌సూర్‌బాషా, మాస్తాన్‌వలి, మజీద్, ముస్లీం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**హోళగుంద, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ;**
హోళగుంద లోని ఉపాధ్యాయుడుగా పనిచేసి పదవీ విరమణ పొందిన సిద్ధబసప్ప ను వారి శిష్యులు అయిన తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, యువ నాయకులు గిరి, వలి భాష, జాకీర్, సంజీవ్, జమపుర బుదప్ప శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ విద్యా బుద్ధులు నేర్పి,మార్గ నిర్దేశం కం చేసిన గురువులను ఎన్నటికీ మరవకూడదని అన్నారు. గురువులు విద్యా బోధనతో ఎంతోమంది ఉన్నత శిఖరాలకు ఎదిగారని వారు తెలియజేశారు ఈ రోజుల్లో గురువును ప్రతి ఒక్క విద్యార్థి తమ ఉపాధ్యాయులకు పూజించే విధంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు సూచనలు అందించాలని తెలిపారు విద్య తోనే ఏదైనా సాధించవచ్చని వారు పేర్కొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయ సేవలు ఎనలేనివి..

**: చిప్పగిరి హైస్కూల్ ఉపాధ్యాయుడు రంగనాయకులకు సన్మానం ఎంపీ, కలెక్టర్, డీఈవో, చేతుల మీదుగా ప్రశంస పత్రం , మెమొంటో అందజేత**

**చిప్పగిరి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ;**



గ్రామాలలో ఉపాధ్యాయుల సేవలు వినలేనివి మరువలేనివని కర్నూలు ఎంపీ బస్తి వాడు నాగరాజు, జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, జిల్లా విద్యాధికారి శ్యాముల్ పాల్, పేర్కొన్నారు. శుక్రవారం కర్నూల్ సునయన అడిటోరియంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, యం. పి. బస్తిపాటి నాగరాజు, డి. ఇ. ఓ. శ్యాముల్ పాల్ చేతుల మీదుగా చిప్పగిరి జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు కె. రంగనాయకులు ను సన్మానించి ప్రశంస పత్రాన్ని, మెమొంటోను అందజేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై పురస్కార అవార్డును అందుకున్న మారుమూల బంటనహళ్ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రంగనాయకులు పలువురికి ఆదర్శవంతుడిగా నిలిచాడని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ చిప్పగిరి మండలం నుండి సేవా ఉత్తమ పురస్కార అవార్డు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. సన్మాన గ్రహీత ఉపాధ్యాయుడు రంగనాయకులు మాట్లాడుతూ జిల్లా అధికారులు తన ఉపాధ్యాయ వృత్తిలో సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేసి అవార్డును అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ అంకితభావంతో మరింత విద్యార్థుల చదువులలో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా.. నాగేంద్ర కుమార్ ఎన్నిక

**ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త ;**



ఎమ్మిగనూర్ పట్టణం లో నివాసం ఉన్నా కే నాగేంద్ర కుమార్ గత 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో విద్యార్థుల విధ్యాభివృద్ధికి చేసిన కృషి, కనకవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నిక కావడం సంతోషకరమని తోటి ఉపాధ్యాయులు అభినందించారు. శుక్రవారం కర్నూలు సునయన ఆడిటోరియం లో కలెక్టర్ రంజిత్ భాష, లీశి బస్తిపాటి నాగరాజు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. గత 25 సంవత్సరాలుగా ఉపాధ్యాయ రంగంలో విద్యార్థుల విధ్యాభివృద్ధికి చేసిన కృషి, బడిబయటి పిల్లలను బడిలో చేర్పించడంలోను, బాల్య వివాహాలను అరికట్టడంలోను, సేవా రంగంలో 27 సంవత్సరాలుగా సేవ్ ఎర్త్ స్వచ్ఛంద సంస్థ ను స్థాపించి 50 వేలకు పైగా మొక్కలను ప్రతి సంవత్సరం తను పని చేసే పాఠశాల విద్యార్థులచే సొంత డబ్బులతో నాటించడం, స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ను స్థాపించి లక్షా యాభై వేల యూనిట్ల రక్తం అందించడం, తాను స్వతహాగా 66 సార్లు రక్తదానం చేయడం,వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థుల కోసం పదవ తరగతి లో 500 లకు పైగా మార్కులు వచ్చిన విద్యార్థుల ఇంటర్ చదువుల కోసం కాలేజీ ఫీజులు, పుస్తకాల ఫీజులు కట్టడం జరిగింది. తను చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక చేయడం పట్ల ఉపాధ్యాయ వర్గం, శిశిగిగే రాష్ట్ర నాయకులు కరుణానిధి మూర్తి, జిల్లా అధ్యక్షుల, కార్యదర్శులు కృష్ణారెడ్డి, ధనుంజయ, శంకరప్ప, రాజు హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## గోనెగండ్లలో రాష్ట్ర స్థాయి ఒంగోలు గిత్తల బండలాగుడు పోటీలు



**గోనెగండ్ల, సెప్టెంబరు 5, ప్రభాతవార్త ;**
మండల కేంద్రమైన గోనెగండ్లలో శ్రీశ్రీ చింతాలముని, నల్లారెడ్డి స్వాముల వారి దశమి మహోత్సవం సందర్భంగా 13,14,15వ తేదిలలో రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడుపోటీలు నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు ట్రాక్టర్ యూనియన్ నాయకులు ఉసేన్, గానిగ రహంతుల్లా, శివన్న, నూరఅహ్మద్, గోపాల్, వెంకటేష్, మాబు, భాస్కర్ తెలిపారు.ఈ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవరణంలో జరుగుతున్నట్లు తెలిపారు.13వ తేదిన 4వళ్ల సైజ్ ఎద్దుల పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి భహుమతిగా రూ.30వేలు,రెండవ బహుమతిగా రూ.20వేలు, మేడవ బహుమతి రూ.15వేలు,నాల్గొవ బహుమతి రూ.10వేలు, ఐదో బహుమతి రూ.5వేలు ఇవ్వనున్నారు. ఆరోబహుమతి రూ.3వేలు అలాగే ప్రవేశ రుసుము రూ.500 చెల్లించి తమ పేర్లును నమోదు చేసుకోవాలని కోరారు.అలాగే 14వ తేదిన ఆరుపళ్ల సైజ్ ఎద్దుల పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.40వేలు, రెండవ బహుమతి రూ.30వేలు,మూడవ బహుమతి రూ.20వేలు,నాల్గొవ బహుమతి రూ.10వేలు,ఐదో బహుమతి రూ.5వేలు,ఆరోవ బహుమతి రూ.3వేలు,ఇవ్వనున్నట్లు తెలిపారు.ప్రవేశ రుసుము రూ.600 చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.15వ తేదిన న్యూక్యాటగిరి ఎద్దుల పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.50వేలు,రెండవ బహుమతి రూ.40వేలు, మూడవ బహుమతి రూ.30వేలు,నాలుగవ బహుమతి రూ.20వేలు,ఐదో బహుమతి రూ.10వేలు,ఆరోవ బహుమతి రూ.5వేలు,ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రవేశ రుసుము రూ.700 చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఇతర వివరాలకు 9949151807, 8522014358 లను సంప్రదించాలని కోరారు.

## గురువంటే వెలిగే దీపం

**: పశుసంవర్ధకశాఖ ఎడి వరప్రసాద్**



**చాగలమర్రి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :**
విద్యాబుద్దులు నేర్పే గురువులు వెలిగే దీపం లాంటి వారని ప్రాంతీయ పశువైద్యశాల సహాయసంచాలకులు వరప్రసాద్ తెలిపారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాంతీయ పశువైద్యశాలలో వరప్రసాద్ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ తన గురువులైన మండలంలోని చిన్నవంగలి మండలపరిషత్ ప్రాథమికపాఠశాలలో 1971లో చదువు చెప్పిన ఓబయ్య, పురుషోత్తం, నరసింహారెడ్డిలను, ఉన్నతపాఠశాలలో క్రీడల్లో ప్రోత్సహించిన పిఇటి బాలమునయ్యతో పాటు పెన్షనర్ల సంఘం నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు విజయరాజులను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గురువు ఎల్లప్పుడు శిష్యుల అభివృద్ధిని కోరుకుంటారని ఆయన తెలిపారు. పశువైద్యసిబ్బంది మహబుబ్‌బాష, శంకరమ్మ, సందీప్, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికలను ఆదుకోవాలి

**- సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పి.ఎస్.గోపాల్**

**ఆదోనిలీగల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త ;**



రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకునేందుకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పి.ఎస్.గోపాల్ అన్నారు. శుక్రవారం వారు స్థానిక సుందరయ్య భవన్‌లో ఆటో డ్రైవర్లతో సమావేశమయ్యారు. వారు మాట్లాడుతూ ఉచిత బస్సు ద్వారా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిదన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులను పట్టించుకునే పరిస్థితి లేకుండా ఉచిత బస్సు పెట్టి ఆటో కార్మికులకు ఉపాధి లేకుండా చేశారన్నారు. ఇప్పటికైనా ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్, పెన్షన్, బ్యాంకు రుణాలు తదితర సౌకర్యాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా బి.హనుమంతు, కార్యదర్శిగా జి.శంకర్, సహాయ ఉపాధ్యక్షులుగా గోవింద్, వీరారెడ్డి, సుధాకర్, సహాయ కార్యదర్శులుగా నాగభూషణం, లింగారెడ్డి, వీరారెడ్డి, కోశాధికారిగా బి.రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా మిలాడినబి వేడుకలు

**ప్యాపిలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**



ప్యాపిలిలో మిలాడినబి వేడుకలను శుక్రవారం ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు.మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాడినబిగా జరుపుకుంటారు. స్థానిక జామియా మసీదు నుండి మత గురువు మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. అనంతరం మసీదులో ముస్లిం సోదరులు ప్రత్యేక నవాజ్ చేశారు.మతగురువు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త సేవాభావాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పేదలకు అవసరమైన సేవలను అందించి ఆదుకోవాలని తెలిపారు. మసీదులో అన్నదానాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ ఖాన్, మహబూబ్ సాహెబ్, జహంగీర్, రషీద్, మహబూబ్ బాష,మత్తు బాబాసాహెబ్, రహంతుల్లా భాష, షేక్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో .. అంగన్‌వాడీల వేతనాల పెంపుపై చర్చించాలి

**- ఏపి అంగన్‌వాడీ అసోసియేషన్**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :**




రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్, మినీవర్కర్స్ వేతనాల పెంపుపై చర్చించాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు కృపారాణి అధ్యక్షతన శుక్రవారం జరిగిన జిల్లా సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా 56వేల అంగన్‌వాడీ సెంటర్లకు సంబంధించి వేతనాలు పెంచాలని,ఒకే యాప్ చేయాలని, సంక్షేమపథకాలు వర్తింపచేయాలని,ఖాళీలను భర్తీ చేయాలని,మెనూ బిల్లులు పెంచాలని,బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు.ఈనెల 8,9,10వ తేదీలలో దేశవ్యాప్తంగా మంత్రులు,ఎంపిలకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఆల్‌ఇండియా అంగన్‌వాడీ ఫెడరేషన్ నిర్ణయించిందన్నారు. ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్,ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ పాల్గొన్నారు.

## డీఎస్సీలో మెరిసిన నెల్లిబండ అభ్యర్థులు

**- మరిన్ని ఉద్యోగాలు సాధించి ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్**

**దేవనకొండ, సెప్టెంబరు 5, ప్రభాతవార్త ;**



కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీ-2025లో నెల్లిబండ గ్రామానికి చెందిన ఇద్దరు అభ్యర్థులు సత్తా చాటారు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన ముత్యాల రాజశేఖర్ గత ఐదు సంవత్సరాలుగా ప్రయివేట్ స్కూల్‌లో పనిచేస్తూ డీఎస్సీ పరీక్ష రాసి టీచర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అలాగే ఈడగ కృష్ణగౌడ్ సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి 8 సంవత్సరాలుగా కఠోర సాధన చేసి జిల్లా స్థాయిలో ర్యాంకు సాధించి డీఎస్సీకి ఎంపికయ్యాడు. ఈ మేరకు నెల్లిబండ గ్రామ మాజీ సర్పంచ్ మల్లికార్జునగౌడ్, కృష్ణవేణమ్మ, గ్రామస్తులు శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డీఎస్సీకి ఎంపికైన ఇద్దరు అభ్యర్థులను శాలువా, పూలమాలలు వేసి అభినందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మల్లికార్జునగౌడ్ మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. తమ గ్రామం నుంచి ఇద్దరు అభ్యర్థులు డీఎస్సీకి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. ముమ్ముందు మరిన్ని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామంలో యువతకు వెన్నంటే ఉండి స్ఫూర్తిదాయకం కావాలని పిలుపునిచ్చారు.

# వెల్దుర్తిలో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



**వెల్దుర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలో ముస్లిం యువత ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలతో కలిసి మిలాద్ ఉన్ నబి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ముహమ్మద్ ప్రవక్త (సల ల్లాహు అలైహి వసల్లం) జయంతిని పురస్కరించుకొని జామీయా మస్జిద్ నుంచి ముస్లిం పెద్దలు, యువత, చిన్నారులు నారే తక్బీర్ అల్లాహుఅక్బర్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరారు. పాతబస్టాండ్‌కు చేరుకొని ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రేమ, సహనం, శాంతియుతంగా జీవనం సాగించాలని, అందరి శ్రేయస్సుకై సన్నిహితంగా నడుచుకోవాలని మహమ్మద్ ప్రవక్త బోధించారన్నారు. మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో మనం నడుచుకోవాలన్నారు. సమాజంలో ఎవరికైన కష్టం వస్తే ముస్లిం సోదరులు ముందుండి తమ వంతు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. పరమత సహనం పాటించాలన్నారు. నిరుపేదలు, అనాథలు, అభాగ్యుల ఆకలిని తీర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లరాదన్నారు. పాతబస్టాండ్‌లో ఉన్న వారందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ముస్లింసోదరులంతా ర్యాలీగా పురవీధుల గుండా తిరిగి జామీయా మస్జిద్‌కు చేరుకొని ప్రత్యేక నమాజ్‌లు చేశారు. మండలంలోని అన్ని మసీదులలో ముస్లిం గురువులు పవిత్ర గ్రంథం దివ్యఖురాన్‌ను పఠించి బోధించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఉస్మాన్, ఇబ్రహీం, ముల్లబషీర్, ఖాసిం హాపీజ్‌సాబ్, నూర్, హుస్సేన్, మున్వర్, అరాఫత్ హుస్సేన్, ముస్లిం యువత జాకీర్, షేక్షా, మున్న, చాంద్‌బాష, ఖాదర్, మౌలాలి, హుస్సేన్‌ఆలం, ఇదురుబాష, నబి పాల్గొన్నారు.

## రైతులకు యూరియాను అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం..

**– ఉద్యమానికి వైసీపీ సిద్ధం**



**కోడుమూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** రైతులకు అందించాల్సిన యూరియాపై కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, వీటికి నిరసనగా ఈ నెల 9వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట వైసీపీ చేపట్టే ఉద్యమానికి సిద్ధమైందని కోడుమూరు మండల వైసీపీ కన్వీనర్ బి.రమేష్ నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు ఉద్యమాన్ని విజయవంతం చేసేందుకు ఆయా గ్రామాలల్లోని వైసీపీ శ్రేణులు, రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. గత 15 నెలల కూటమి ప్రభుత్వ పాలన అన్ని రంగాలను అదోగతి పాలు చేసిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అరకొరగా సాగించి వాటిని సూపర్ హిట్ చేశామని ఆర్భాటాలు చేసుకుంటుందని విమర్శించారు. ఈ ప్రభుత్వ వైఖరి వైఫల్యాలకు నిదర్శనం యూరియానేనన్నారు. అరకొరగా అందించే యూరియాతో రైతులు పడుతున్న పాట్లు అన్నీ ఇన్నా కావన్నారు. ప్రభుత్వం మర్కుఫెడ్లకు,రైతు భరోసా కేంద్రాలకు 70 శాతం,ప్రైవేట్ వ్యాపారులకు 30 శాతం యూరియాను అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంస్థల ద్వారా యూరియా రైతులకు అందడం లేదని ఆరోపించారు. అంతే గాక రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పోవడంతో రైతులంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ఉల్లి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేక పోయిందన్నారు. దీంతో ప్రభుత్వం అసమర్థ పాలన వల్ల ఈ ఏడాది ఉల్లి రైతు దివాల తీశారన్నారు. ఉల్లికి 1200రూ.లు గిట్టుబాటు ఇస్తే రైతుల కన్నీటిని ఆపలేరన్నారు. ఉల్లి పంటలకు రైతులు వేలాధి రూపాయల ఖర్చు చేసుకున్నారని, వారి పండించిన పంటలకు ఆశించిన మేరకు మార్కెట్‌లో ధరలు లేక పోవడంతో ఉల్లి రైతుల కుంగి పోయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉల్లికి గిట్టుబాటు ధరలు కల్పించాలని రైతులు రోడ్డెక్కినా కూటమి ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. అందుకే తమ పార్టీ రైతు పక్షాన నిలబడి ఉద్యమానికి సిద్ధమైందని, ఈ కార ్యక్రమానికి వైసీపీ శ్రేణులు,రైతులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఎరువుల దుకాణాలకు చేరిన 47.88 మెట్రిక్ టన్నుల యూరియా

**: రుద్రవరం మండలవ్యవసాయాధికారిణి జి.సుమతి**



**రుద్రవరం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** మండలంలోని ఆలమూరు, మందలూరు, చిన్నకంబలూరు, యల్లావత్తుల గ్రామాల్లోని ఎరువుల దుకాణాల డీలర్లకు 47.88టన్నుల యూరియా చేరినట్లు మండల వ్యవసాయాధికారిణి జి.సుమతి తెలిపారు. ఆమె శుక్రవారం మాట్లాడుతూ ఈనెల 6న రైతుసేవా కేంద్రాలకు 287.28మెట్రిక్ టన్నుల యూరియా వస్తున్నదన్నారు. రైతులు తమ అవసరం మేరకు యూరియా తీసుకుని వినియోగించుకోవాలన్నారు. మరో వారం రోజుల్లో యూరియా వచ్చే అవకాశముందన్నారు. యూరియాకు సంబంధించి రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేసిన అంశాన్ని గమనించి రైతులు సహకరించాలని ఆమె కోరారు.

## ఉపాధ్యాయవృత్తి పవిత్రమైనది



**చాగలమర్రి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** సమాజంలోని వృత్తులన్నింటిలో ఉపాధ్యాయవృత్తి ఎంతో విశిష్టమైనదని టీచర్ చంద్రకళ అన్నారు. శుక్రవారం పూర్వ ప్రాథమిక విద్య పాఠశాలనందు ఉపాధ్యాయ దిన్సోవంను ఘనంగా నిర్వహించారు. చంద్రకళ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల భవిష్యతన్తును తీర్చిదిద్దడంలో ఎంతో ముఖ్యమైన పాత్రను పోషిస్తారో అంతే పాత్రను ఉపాధ్యాయులు పోషిస్తారన్నారు. భారతదేశ రెండవ రాష్ట్రపతి, మొదటి ఉపరాష్ట్రపతి పదవిలో కొనసాగిన గొప్పవిద్యావేత్త పండితులు డా.సర్వేపల్లెరాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది సెప్టెంబరు5న ఉపాధ్యాయదినోత్సవం జరుపుకోవడం హర్షించదగ్గవిషయమన్నారు. ఉన్నతస్థానం కల్పించి పుస్తక జ్ఞానంతో పాటు క్రమశిక్షణ నేర్పించడం గురువు బాధ్యత అన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు ముఖ్యపాత్ర పోషిస్తారన్నారు. విద్యారంగంలో ఉపాధ్యాయులు చేసిన కృషి, అంకితభావాన్ని గౌరవిస్తూ సర్వేపల్లె రాధాకృష్ణన్ జన్మదిన వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## భక్త కన్నప్ప గురుకులంలో ఘనంగా.. ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**నందికొట్కూరు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలం గోకవరం గ్రామంలో ఉన్న భక్తకన్నప్ప గురుకులం ఆవాసం నందు డాక్టర్.సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి పాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన బి.నీలకంఠేశ్వర్ విభాగ సంఘచాలక్, జి.రఘు రామయ్య, ఆవాస కార్యదర్శి ఎం.రఘురాములు అధ్యక్షతన జరిగింది. ముందుగా భారతదేశపు మొట్టమొదటి ఉప రాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి అయిన సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతు రాధాకృష్ణన్ చాల నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆయన ఉన్నత చదువులు చదివి వృత్తిరిత్యా వ్యక్తిత్వరిత్యా, సంస్కారిత్యా ఎంతో ఉత్తముడని, స్వశక్తితో అసాధారణ ప్రజ్ఞ పాటవాలతో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా తన వృత్తి ధర్మానికిమకుటంగా వెలుగారని, ఉపాధ్యాయ వృత్తికే ఆదర్శంగా నిలిచిన ఆచార్యులు సర్వేపల్లి ఆయన తెలుగువారు కావడం మనందరికి గర్వకారణ మన్నారు. సర్వేపల్లి జీవితాన్ని ఆదర్శంగా ఆయన అడుగుజాడల్లోనడుస్తూ ఉన్నతమైన వ్యక్తిత్వం అలవరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కే.నాగేశ్వరావు, రిటైర్డ ఎంఈవో బి.శంకర్‌సింగ్, రిటైర్డ టీచర్ చంద్రశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. అవాసం యొక్క కమిటీ మెంబర్లు, అవాసం బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## గురువు స్థానం పదిలం..

**–బాలికల పాఠశాలలో గురుపూజోత్సవం..**

**కోసిగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త ;**



గురువు ఎక్కడున్నా ఆయన స్థానం పదిలంగా ఉంటుందని పిడి ఖలీల్ అహ్మద్ అన్నారు. గురుపూజోత్సవంలో భాగంగా శుక్రవారం కోసిగిలోని బాలికల ఉన్నత పాఠశాలలో టీచర్స్‌డే సందర్భం గా సర్వేపల్లి రాధకృష్ణ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఆయనకు భక్తి శ్రద్ధాంజలి ఘటించారు.. పాఠశాలలోని విద్యార్థినీయులతో చదువుపై ఆసక్తి కరమైన విషయాలను చర్చించారు. గురువును పూజించి ఆయనకు ఇవ్వాల్సిన స్థానం ఇచ్చి మదిలో పదిలంగా ఉంచు కోవాలని సూచించారు. సీనియర్ ఉపాధ్యాయుడు రమణకుమార్, విద్యార్థినీయులు పాల్గొన్నారు..

## ఉత్తమ ఉపాధ్యాయుడుగా జి.కరుణకుమార్



**నందికొట్కూరు,సెప్టెంబరు 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్లూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషెల్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గుడిపల్లె కురుణకుమార్ ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా అధికారులు ఎంపిక చేశారు. ప్రతి ఏటా సెప్టెంబరు 5వ తేదీన డా.సర్వేపసల్లి రాధాకృష్ణన్ జయంతి సంధర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం అంతే కాక ఉద్యార్థులను తీర్చిదిద్దిన గురువును ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి గౌరవిస్తుంది. అందులో భాగంగా కరుణకుమార్ ఉత్తమ ఉపాధాఆ్యయుడుగా ఎంపిక కావడం పట్ల ఆయనను పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, సిబ్బంది, సన్నిహితులు అభినంధనలు తెలిపారు.

## అన్ని వృత్తులలో కన్నా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది



**నంద్యాల టెక్కె, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** అన్ని వృత్తులతో కన్నా ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని రాయల్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ యాకూబ్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా కేంద్రం నబీనగర్‌లలోని రాయల్ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా డైరెక్టర్ యాకూబ్, కరస్పాండెంట్ ఇషాక్‌వలి మాట్లాడుతూ విద్యార్థులను ఆదర్శవంతమైన పౌరులుగా తీర్చిదిద్దే బృహత్ బాధ్యత గురువులపై ఉందని ఉపాధ్యాయులు బోధించిన విద్య ద్వారానే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగే ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల ఉన్నత స్థితికి కృషి చేస్తారని ఉపాధ్యాయులు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడిచి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరారు. అనంతరం అప్పుమ్మ తరుపున ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన ఉపాధ్యాయులు రషీద, చాందిని, దివ్య, హేమలతలను ఘనంగా సన్మానించారు.

## ప్రతిభ కనపరిచి.. టాప్-2 నిలిచిన కెనరా బ్యాంక్ ఉద్యోగి నాగరాజు




**ఆస్పరి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** ఆదోని పట్టణంలోని కెనరా బ్యాంక్‌లో విధులు నిర్వహిస్తున్న నాగరాజు కస్టమర్లకు సేవలు అంధించడంలో ప్రతిభ కనపరిచి ఇండియాలోనే టాప్-2 వ్యక్తిగా నిలిచాడు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఆయన విలేకర్లతో మాట్లాడుతు కర్నూలు రీజినల్ మేనేజర్ సుశాంత్‌కుమార్ తమ సేవలను గుర్తించి రూ.10 వేలు క్యాష్ రివార్డు చెక్కును అందజేసి శాలువతో పూలమాలతో ఘనంగా సన్మానించారని తెలిపారు. అలాగే ప్రధాన కార్యాలయం నుండి సీఈవో సిఎండి మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణరాజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభినంధించినట్లు ఆయన తెలిపారు. తమ బ్రాంచిలలో పని చేస్తూ మంచి పేరు తెచ్చినందుకు ఆదోని కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాజేష్, రాజమోహన్, మేనేజర్ సురేంద్రబాబు నాగరాజును సన్మానిస్తూ అభినందనలు తెలిపారు.

## సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శిగా మేకల శేఖర్



**మిడుతూరు, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :** సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శిగా మేకల శేఖర్ కమిటీ సభ్యుల అమోదంతో ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. శుక్రవారం చెరుకుచెర్ల గాబ్రియెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతు మండలంలోని అన్ని గ్రామాల్లో నెలకొన్న స్థానిక సమస్యలపై నూతన కమిటీ పోరాటాలు నిర్వహించాలని, మండలంలోని ప్రధాన రహదారులు మిడుతూరు నుండి కడుమూరు నుండి కర్నూలు, చెరుకుచెర్ల, తిమ్మాపురం, బైరాపుంం వెళ్ళే రహదారులు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయని దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కావున వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో యూరియా ఎరువులు అందడంలేదని వెంటనే రైతులకు సరిపడ స్టాక్‌ను అంధించాలని కోరారు. నాయకులు దేవనూరు నాగరాజు, కాటెపోగు సోమన్న, వేల్పుల ఏసన్న, శ్రీనివాసులు, లక్ష్మిదేవి, ముర్తుజాబి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన మాజీ సర్పంచ్



**మంత్రాలయం, సెప్టెంబరు5, ప్రభాతవార్త;** మండలంలోని సోలాహళ్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఆంజనేయ గత కొన్ని రోజుల క్రితం మోటార్‌సైకిల్‌పై నుంచి కింద పడి కాలు విరిగి ఆదోనిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మాధవరం మాజీ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఆంజనేయ ఇంటికి వెళ్లి పరామర్శించారు. తగిన ఆర్థిక సాయం అందించారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ఏ సహాయం కావాలన్నా ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఇంటి తలుపులు తెరిచి ఉంటాయని ఆంజనేయకు భరోసానిచ్చారు. ఆంజనేయను పరామర్శించిన వారిలో టీడీపీ నాయకులు శివరాముడు, రమేష్, ఆంజనేయ, అంజి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నోవి హైస్కూల్ నందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**తుగ్గలి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని నోవి హైస్కూల్ నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురష్కారించుకొని నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవానన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన పోటీలలో ఉపాధ్యాయులు పాల్గొని బహుమతులు అందుకొన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతు ఉపాధ్యాయుడి యొక్క గొప్పతనాన్ని అలాగే విద్యార్థులు ఈ తరంలో ఎలా ఉండాలి ఎలా చదువుకోవాలి అనే అంశాలను వివరించారు.

## ఘనంగా సర్వపల్లి రాధాకృష్ణ 137వ జయంతి వేడుకలు



**దేవనకొండ, సెప్టెంబరు5, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 137వ జయంతి వేడుకలు, ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రిటైర్డ్ మెచ్ఎం ఎ.ఉచ్చీరప్ప, మాజీ ఎంపీటీసీ వీరేష్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన గొప్ప తాత్వాకవేత్తగా, విద్యావేత్తగా, రాజకీయవేత్తగా, ఉపాధ్యాయుడిగా, అధ్యాపకుడిగా, వైస్ ఛాన్సలర్‌గా, రాయబారిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతి వివిధ హోదాల్లో పనిచేసి దేశానికి సేవలందించాడన్నారు. ఆయనను ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. టీడీపీ సీనియర్ నాయకులు ఎస్ఎండీ బాషా, కృష్ణ, రామాంజనేయులు, నాగరాజు, రవీంద్రరెడ్డి, రంగన్న, బీజేపీ నాయకుఉ వీరయ్య, ఈశ్వర్, హరి, షబ్బీర్, చాంద్‌బాషా, గోవిందు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా కొలిమిగుండ్ల సొసైటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



**కొలిమిగుండ్ల, 05 సెప్టెంబర్, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొలిమిగుండ్ల సొసైటీకి శుక్రవారం ప్రాథమిక వ్యయసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా అంబటి వివేకానంద రెడ్డి మరియు ఉపాధ్యక్షులుగా శివారెడ్డి, సభ్యులుగా పోతిరెడ్డి సత్యనారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈసందర్భంగా అధ్యక్షుడు వివేకానందరెడ్డి మాట్లాడుతూ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ.జనార్ధన్‌రెడ్డి ఆశీస్సులతో తనను నియమించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈసొసైటీకి సంబంధించిన రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు మరియు పార్టీలకు అతీతంగా రైతులకు సేవలు అందిస్తానని తెలిపారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ కొలిమిగుండ్ల సొసైటీ భవనం శిధిలావస్థకు చేరుకుందని కొత్త భవనాన్ని మంజూరు చేసి నిర్మించాలని పాలక సభ్యులను కోరారు. మండల టీడీపీ నాయకుడు మూలే రామేశ్వరరెడ్డి మాట్లాడుతూ చిన్న వయస్సులో సింగిల్ విండో అధ్యక్షుడిగా వివేకానందరెడ్డికి అవకాశం ఇచ్చిన మంత్రికి, ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానన్నారు. పార్టీలకు అతీతంగా రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగేలా ఎరువులు, మందులు, వ్యవసాయ పనిముట్లు రైతులకు అందే విధంగా కృషి చేయాలని, సొసైటీ భవనం గురించి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి దృష్టికీ తీసుకెళ్లి తప్పకుండా భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. వీఆర్.లక్ష్మిరెడ్డి, ఓ.బాలిరెడ్డి, పులి ప్రకాష్‌రెడ్డి, జయలక్ష్మిరెడ్డి, చింతలాయపల్లె ప్రకాష్‌రెడ్డి, కృష్ణరంగారెడ్డి, తోట శివనారాయాణరెడ్డి మరియు రైతులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబుకు సన్మానం



**వెల్దుర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబును కర్నూలులోని ఆయన స్వగృహంలో శుక్రవారం ఏజిపి(అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్)గువ్వలకుంట్ల లక్ష్మన్న మర్యాద పూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే శ్యాంబాబుకు ఆయన సీనియర్ న్యాయవాదులతో కలిసి పూలబోకె అందించి శాలువతో సన్మానించారు. ఎమ్మెల్యే ఏజిపిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఏజిపి నియామకం పట్ల లక్ష్మన్నను ఎమ్మెల్యే శ్యాంబాబు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రామలింగయ్య,తెదేపా సీనియర్ లీగల్‌సెల్ ఆంజనేయగౌడ్,సీనియర్ న్యాయవాది నారాయణ పాల్గొన్నారు.

## దాడి కేసులో ఏడుగురిపై కేసు నమోదు

**కొలిమిగుండ్ల, 05 సెప్టెంబర్, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల కేంద్రానికి చెందిన బోయ వెంకటేష్ రవికుమార్‌తో ఘర్షణ పడి దాడి చేయడంతో బోయ వెంకటేష్‌తో పాటు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు తెలిపారు. ఈనెల 2వ తేదిన రవికుమార్ తన షాపు వద్ద ఉండగా బోయ వెంకటేష్ మరియు ఆరుగురు కలిసి రవికుమార్‌పై దాడి చేసి కట్టెలతో కొట్టారని శుక్రవారం పోలీసుస్టేషన్‌లో రవికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయే వెంకటేష్‌తో పాటు ఆరుగురిపై 118, 351 కింద కేసు నమోదు చేసినట్లు ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీసు తెలిపారు.

## కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే.. చేతల ప్రభుత్వం కాదు

**– వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌గుప్త**



**గడివేముల, సెప్టెంబరు 5, ప్రభాతవార్త ;** కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వమే కానీ చేతల ప్రభుత్వం కాదని వైసీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌గుప్తా అన్నారు. మండలకేంద్రమైన గడివేములలోని వైసీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. రైతులకు ఉపయోగపడే యూరియాను అందించలేని ధీనమైన స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని విమర్శించారు. రాష్ట్రానికి కొన్ని వేల టన్నుల యూరియా వచ్చినా రైతులకు అందించలేకపోతున్నారన్నారు. యూరియా కోసమే రైతులు సొసైటీల చుట్టూ, రైతుసేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నన యూరియా అందడం లేదన్నారు. ప్రయివేట్ షాపుల్లో అధిక ధరలతో యూరియాను రైతులు కొనే పరిస్థితి నెలకొందన్నారు. కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోతుంటే రైతులకు యూరియా చల్లితే పంటల దిగుబడి ఎక్కువగా ఉంటుందన్న నమ్మకంతో రైతులు యూరియా కోసం తిరుగుతున్నారన్నారు. రైతులకు యూరియాను అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 9వ తేదీన రైతులకు యూరియా అందించాలని ఆర్డీఓకు వినతి పత్రం అందిస్తామన్నారు. త్వరలోనే పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పలు కార్యక్రమాలు చేపడతామన్నారు. అన్నదాత సుఖీభవలో రెండు సంవత్సరాలకు గానూ రూ.5 వేలు వేస్తే రైతులకు ఏమి ఉపయోగమని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎంపీపీ నాగమద్దమ్మ, వైసీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, రఘు, మాధవరెడ్డి, రమణారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ మహేశ్వర్‌రెడ్డి, కొరపోలూరు సుబ్బారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులకు.. విలువలతో కూడిన విద్యనందించాలి

**– ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి గురుపూజోత్సవ వేడుకలు**



**నంద్యాల టెక్కె, 05 సెప్టెంబర్, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డీఈఓ జనార్ధన్‌రెడ్డిలతో కలిసి రాష్ట్ర మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి చక్కగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యే విధంగా తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ డాక్టర్ రాధాకృష్ణన్ 137వ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపురోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలుఎ చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. తనకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన 48మంది ఉపాధ్యాయులేఉ సత్కరించి జ్ఞాపికా ప్రశంసా పత్రాలు అందజేశారు.

## అల్‌మదద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**నంద్యాల టెక్కె, 05 సెప్టెంబర్, ప్రభాతవార్త:** అల్‌మదద్ ఫౌండేషన్ ఆద్వర్యంలో మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం నంద్యాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జీఎస్ఆర్ హాస్పిటల్ సహకారంతో నంద్యాల జిల్లా కేంద్రం నందమూరినగర్‌లోని యూనివర్శంల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. అల్‌మదద్ ఫౌండేషన్ అధ్యక్షులు ఆకుమళ్ల రహీం, డాక్టర్ మహమ్మద్ రఫీ, డా.అరిఫాభాను మాట్లాడుతూ నందమూరినగర్‌లో ఎంతోమంది పేదవారు ఉన్నారని వారికి తమవంతు సాయంగా వైద్యసహాయం అందించాలన్న లక్ష్యంతో ఈవైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మానవ సేవయే మాధవ సేవ అన్న స్ఫూర్తితో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా అల్‌మదద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జీఎస్ఆర్ ఆస్పత్రి సహకారంతో ఈ ఉచిత వైద్యశిబిరంను ఏర్పాటు చేశామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నందమూరినగర్‌లో కొనసాగిస్తామని తెలిపారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ ఎం.మహమ్మద్ రఫీ, డాక్టర్ ఆరిఫాభాను రోగులను పరీక్షించి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, చాంద్‌బాషా, ఫయాజ్‌ఖాన్, ఎస్.రహ్మతుల్లా పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**రుద్రవరం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :**



మండలకేంద్రమైన రుద్రవరంలోని చైతన్య ఇంగ్లీషుమీడియం యుపి స్కూల్‌లో డా.సర్వేపల్లె రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయదినోత్సవమును పాఠశాల కరస్పాండెంట్ జబ్బార్, ప్రదానోపాధ్యాయులు మేడాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లె రాధాక్రిష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం కరస్పాండెంట్‌జబ్బార్ మాట్లాడుతూ సర్వేపల్లె రాధాకృష్ణ ఉత్తముపాధ్యాయుడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఉపాధ్యాయుడు ఎదగాలని సూచించారు. క్రమశిక్షణతో విద్యార్థులకు మంచి విద్యాబోధన అందించి పాఠశాలకు మంచి గుర్తింపుతేవాలని కోరారు. ప్రదానోపాధ్యాయుడు ప్రసాద్ మాట్లాడుతూ సర్వేపల్లె రాధాకృష్ణ భారత రాష్ట్రపతిగా దేశానికి ఎన్నో సేవలు అందించి ఉపాధ్యాయులందరికీ మార్గదర్శకుడయ్యారన్నారు. తన జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడానికి ముఖ్య కారకుడు అయ్యారన్నారు. తన జీవితాన్ని ఉపాధ్యాయ వృత్తికి అంకితం చేసి ఉపాధ్యాయ వృత్తికి ఖ్యాతి తీసుకువచ్చారన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు మంచి నడవడికతో రాధాకృష్ణన్ మార్గంలో నడుచుకుంటూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలని కోరుకుంటున్నామన్నారు. టీచర్స్‌డే సందర్భంగా ఉపాధ్యాయులందరు కేట్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని ఈ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం ఉపాధ్యాయు లందరికీ ఆటలు నిర్వహించి బహుమతులు అందించి ప్రతి ఉపాధ్యాయునికి పాఠశాల తరపున బహుమతి ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు హుసేని, ఖైరున్నిసాబేగం,శ్రీవాణి, శ్రావణి, విజయలక్ష్మి, విజయమాధవి, హసీనా, భాగ్యశ్రీ, మహాలక్ష్మి, అమీనా, భువనేశ్వరి, నారాయణమ్మ, బిందు, పాల్గొన్నారు.

# దైవ చింతనతోనే మనసు ప్రశాంతంగా ఉంటుంది





**- ఘనంగా మసీదులలో మిలాడినబీ వేడుకలు..**

**కోసిగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

నేటి సమాజంలో ప్రతి ఒక్కరు అల్లాహ్ మార్గంలో ఉంటూ దైవ చింతన కలిగి ఉండాలని అప్పుడే మనస్సుకు ప్రశాంతత కలుగుతుందని హాజీ ప్రవక్తలు అన్నారు..ముస్లింలకు పవిత్ర పండుగైన మిలాడినభీ సందర్భంగా శుక్రవారం కోసిగిలోని జామీయా మస్జీద్, నూరానీ సున్నీ మస్జిద్, మదీనా మస్జీద్, మస్జీద్ ఏ ఆక్సా, మస్జీద్ ఏ అన్వరుల్హా, ఫారూఖీ మసీదులలో మహామ్మద్ ప్రవక్త ప్రసంగాలను ఏర్పాటు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు..గ్రామ సమీపాన ఉన్న గోకార్‌సాబ్ జెండా వద్ద జెండాను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా వారు సత్య బోధన చేస్తూ మహ్మద్ ప్రవక్త ఈ లోకంలో జన్మించిన దినమే మిలాడినబీ అని ఈ ప్రవక్త ప్రవచనాలను ప్రతి ఒక్కరు స్వీకరించాలన్నారు..అంతేకాక ఈ మహ్మద్ ప్రవక్త అనుసరించిన మార్గం సత్య మార్గమని, శాంతి మార్గమని, కుళ్ళ, కుతంత్రాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా స్వచ్ఛమైన ప్రేమ, అనురాగంతో అల్లాహ్ మార్గంలో పయనించాలని బోధించారు..ఇలా ఈ ప్రవచనాలు కోసిగిలో దాదాపు వారం రోజుల పాటు జరిగాయని, ఇందులో పాల్గొన్న వారు ఈ ప్రవచనాలు విని జన్మ ధన్యం చేసుకున్నారని తెలిపారు..అనంతరం సాయంత్రం పుర వీధుల్లో ముస్లీం యువకులు చేసిన విన్యాసాలు, కరేలాలతో చేసిన బలప్రదర్శన పలువురిని ఆకట్టుకున్నాయి..ఈ సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ హనుమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును నిర్వహించారు..

# నవోదయంతో.. సారాయిని రూపుమాపాం..!

**- 76 మందిపై బైండోవర్ కేసులు**

**- కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ ముడుములగుర్తి మంజుల**

**కోడుమూరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త :** కోడుమూరు ఎక్సైజ్ పరిధిలో గత జనవరి నుంచి నేటి వరకు నిర్వహించిన నవోదయ కార్యక్రమాలను విజయవంతం చేశామని సి.ఐ ముడుములగుర్తి మంజుల తెలిపారు. సారాయి తయారి, అమ్మకాలున్న గ్రామాలు లేకుండా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన నవోదయ కార్యక్రమ ఆశయాన్ని తమ సిబ్బందితో శక్తి వంచనలేకుండా కృషి చేయడంతో మంచి ఫలితాలు సాధించామన్నారు. ఊరురా పర్యటించి పూర్తి స్థాయిలో సారాయిని రూపుమాపేందుకు ప్రత్యేక నిఘాతో పాటు, చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్సైజ్ పరిధిలో సారాయి వ్యాపారాలను కొనసాగించే 68 మందిపై కేసులు నమోదు చేశామని, వీటికి కింద 67 ముద్దాయిలుగా నమోదు అయ్యారన్నారు. తాము చేపట్టిన దాడులతో 658 లీటర్ల సారాయి,18వేల లీటర్ల బెల్లం ఊటలను ధ్వంసం చేశామన్నారు. అక్రమ సారాయిని తరలిస్తున్న 5 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. సారాయిని రూపుమాపేందుకు తాము తీసుకున్న చర్యలతో సఫలీకృతమయ్యామన్నారు. ఇప్పటి వరకు ఈ కార్యక్రమం కింద 71 బండోవర్ కేసులను నమోదు చేశామన్నారు. ఆ తరువాత ఈ కేసులున్న వారు ఉల్లంఘించి తిరిగి సారాయి అమ్మకాలు చేసిన 8 మందిపై మళ్లీ కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి 1లక్ష 20వేల రూపాయలను అపరాద రుసుంను వసూలు చేశామన్నారు.

**15 మద్యం దుఖాణాలకు అనుమతి కేంద్రాలకు అనుమతి :** కోడుమూరు ఎక్సైజ్ పరిధిలోని 15 మద్యం దుఖాణాలకు ప్రభుత్వ అనుమతితో అనుమతి కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సి.ఐ తెలిపారు. ఈ మేరకు వాటికి ప్రభుత్వం సూచించిన మేరకు నగదు రుసుంను వసూలు చేశామన్నారు.

**గూడూరు మద్యం బార్‌కు ధరఖాస్తులు వచ్చే వరకు ఆహ్వానిస్తాం :** గత నెల 17వ తేది నుంచి మూడేళ్ల పాటు కొనసాగించాల్సిన గూడూరులో ఉన్న మద్యం బార్‌కు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ బార్‌కు నమోదు కావాల్సిన నిర్వాహకుల నుంచి ఇంత వరకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. దీంతో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇక్కడి బార్‌కు మద్యం వ్యాపారుల నుంచి కనీసం నాలుగు దరఖాస్తులు వచ్చే వరకు అవకాశం ఇస్తున్నామని కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ మంజుల తెలిపారు. ఇప్పటికైన బార్ ఏర్పాటుకు ధరఖాస్తులను నమోదు చేసుకునేందుకు ముందుకురావాలని సూచించారు.

## గొంతు ద్వారా గుండె కవాట మార్పిడి





**కర్నూల్ హాస్పిటల్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :**

కర్నూల్ లో గల కార్డుడియాలజీవి భాగంలో చాతి ద్వారా ధర్నం స్టెర్రం బోన్ ని కట్ చేసి గుండెలోని అయోర్టిక్ కావటాన్ని మార్చుడం అనేది సాధారణంగా జరిగే ఆపరేషన్ పద్ధతి..దీని తర్వాత పేషెంట్ కు ఎక్కువ నొప్పి ఉండకూడదు అని మినీ స్టెర్నాటమి అని, ఎం ఐ సి ఎస్ అని, ట్రాన్స్ ఆక్సిలరీ ఎంఐసిఎస్ అని రకరకాల చిన్న కోత ఆపరేషన్లు వచ్చాయి..ఇప్పుడు అసలు ఛాతి మీదనే స్కార్స్ లేకుండా స్టెర్నం బోన్ ను కట్ చేయకుండా గొంతు నుంచి అయోర్టిక్ కావాటాన్ని మార్చే పద్ధతిని అమెరికాలోని క్లీవ్ ల్యాండ్ క్లినిక్ వైద్యులు ఓ నలుగురు పేషంట్ల పైన రోబోటిక్ పద్ధతిలో చేశారు..మొదట ఓ 20 మంది డెడ్ బాడీల మీద ఈ ప్రయోగం చేసి తరువాత దీనిని నలుగురు పేషంట్ల 60 నుంచి 70 వయసు ఉన్న వారి మీద చేయగా నలుగురికి సక్సెస్ అయ్యింది.. వారిలో ఒక పేషెంట్ ఐదు రోజులకే డిశ్చార్జ్ అయ్యి 15 రోజులకే జిమ్ కూడా వెళ్ళాడట..కానీ ఇది ఇంకా కొంతమంది మీద ప్రయోగించిన తర్వాత చాలామందికి ఉపయోగపడేటట్లు ఈ రోబోటిక్ గొంతు ద్వారా అయోటిక్ మార్పిడిని ప్రజలకు విరివిగా ఉపయోగిస్తారట..ఏదైనా కొత్త ఒక వింత పాత ఒక రోత అన్నట్లు రోజూ ఒక పద్ధతి అనేది ప్రజలకు ఉపయోగం లోకి వస్తుంది.. ఎందుకంటే టెక్నాలజీ అనేది ఏదో ఒక రూపంలో వస్తే కానీ ప్రజలు డబ్బులు ఇవ్వరు..భారతదేశం లాంటి ఇంకా చాలా దేశాలలో ఈ చిన్న కోత ఆపరేషన్లే ప్రజలకు అందుబాటులో లేవు.. ఇంకా ఇటువంటివి అన్నీ కూడా ఖరీదైన ఆపరేషన్లు సాధారణ ప్రజలకు ఎండమావే..మన దేశం లాంటి దేశాలలో వైద్యో నారాయణో హరి అని వైద్యం ఉచితంగా కావాలి లేదా చాలా చౌకగా కావాలి అనుకునే కంట్రీస్ లో ఇటువంటి ఆవిష్కరణలు ప్రజలకు పెద్దగా ఉపయోగం ఉండదు.. కానీ డబ్బున్న వారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటాయి.

## మెగా డిఎస్సీ-2025లో ఈడబ్ల్యూఎస్ కోటా ధుర్వినియోగం



**పత్తికొండ,సెప్టెంబర్ 5,ప్రభాతవార్త:**

మెగా డిఎస్సీ 2025లో ఈడబ్ల్యూఎస్ కోటా ధుర్వినియోగం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు కర్ణం నరేష్,బిజెపి తాలుకా కన్వీనర్ గోవర్ధన్ తెలిపారు. శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ఈడబ్ల్యూఎస్ కోట్లాది రూపాయలు విలువైన ఆస్తులు ఉన్న కుటుంబాలకు చెందిన వారు, జీవిత భాగస్వామి ఉద్యోగిగా ఉన్న వారు కూడా కర్నూలు జిల్లాలో ఈడబ్ల్యూఎస్ కోటాలో డిఎస్సీలో సెలెక్ట్ అయ్యారని మరిన్న వివరాలతో పక్కా ఆధారాలతో రెండు రోజుల్లో పోస్ట్ చేస్తామన్నారు. పత్తికొండ తహాసిల్దార్‌తో ఈ సర్టిఫికెట్లు పొందిన వారు పూర్తిగా వివరాలు తీసుకోవాలని లేని పక్షాన జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు.

## రైతులకు అందుబాటులో 46.2 మెట్రిక్ టన్నుల యూరియా

**- ప్రతి రైతుకు యూరియా అందించేందుకు చర్యలు**

**- ఏఓ ఉషారాణి**



**దేవనకొండ, సెప్టెంబరు5, ప్రభాతవార ;**

మండలంలోని తెర్నెకల్, పి.కోటకొండ, దేవనకొండ గ్రామాల్లోని ప్రయివేట్ డీలర్ల వద్ద 46.2 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారిణి (ఏఓ) ఉషారాణి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు తీసుకెళ్లి యూరియాను పొందాలన్నారు. యూరియా అవసరమైన ప్రతి రైతుకు యూరియాను అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. యూరియాను డీలర్లు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యూరియా తీసుకున్న రైతులకు డీలర్లు తప్పనిసరిగా రశీదును అందించాలన్నారు. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే విచారించి డీలర్ల లైసెన్సులు రద్దు చేస్తామని ఏఓ హెచ్చరించారు.

# సురవరంను.. ఆదర్శంగా తీసుకోవాలి

**: ఆయన క్రమశిక్షణ కలిగిన నేత**

**: సురవరం చరిత్ర పాఠ్యాంశంలోకి తీసుకురావాలి**

**: సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ**



**కర్నూలు సెప్టెంబర్ 05 ప్రభాతవార్త ప్రతినిధి:**

సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ మాజీ సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డిని నేటితరం యువత ఆదర్శంగా తీసుకోవాలని, సురవరం చరిత్రను పాఠ్యాంశంలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ అన్నారు. శుక్రవారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో కామ్రేడ్ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య అధ్యక్షతన నిర్వహించారు . ముందుగా సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి, రెండు నిముషాలు మోనం పాటించారు. అనంతరం డాక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డితో కలసి ఉద్యమంలో పనిచేయడమే కాకుండా తన కుటుంబానికి బంధుత్వం సైతం ఉందన్నారు. ఆయన నిండుకుండలాంటి వాడని, కష్టం వచ్చినా, నష్టం వచ్చిన తొనకని వ్యక్తి అని చిరునవ్వుతో అందరిని పలకరిస్తూ వారి కష్టాలను, సమస్యలను తెలుకునే వాడని ఆయన కొనియాడారు. మంచి ఉపన్యాసకుడే కాకుండా పోరాట యోధుడన్నారు. రాజకీయాల్లో స్పష్టమైన వైఖరితో ఉండే వాడన్నారు. ఆయన జీవితం తెరచిన పుస్తకమని, ఆయన జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు. ఇలాంటి మహనీయుల చరిత్ర రాబోయో తరానికి తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. నేడు దేశంలో 302 మందేంది ప్రజాప్రతినిధులపై అంటే దాదాపు 47 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. కొన్ని ఉద్దేశపూర్వకమైన కేసులు ఉ న్నాయని, ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి కాని, తీవ్రమైన నేత చరిత్ర ఉండటం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు నన్టేమ్ సెటిల్మెంట్ అంటూ అప్పులు రద్దుచేయడం దుర్మార్గమన్నారు. ఇబాంటి విధానంలో మార్పు రావాలన్నారు. సుధాకర్ రెడ్డి బాల్యం నుండి క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని, కర్నూలులో విద్యార్థి ఉద్యమాలు ప్రారంభించి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నత పదవులు అలంకరించారన్నారు. ఆయనది ఆదర్శవంతమైన జీవితమన్నారు. పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేఖంగా, బడుగు బలహీన వర్గాలకు, మహిళకు అండగా ఉంటూ పార్లమెంట్ సభ్యులుగా రెండుసార్లు విజయం సాధించినా నిరాడంబరజీవినం గడిపారన్నారు. చివరకు ఆయన మరణం తరువాత తన కళ్ళను మరో ఇరువురికి చూపు ప్రసాధించేలా డాక్టర్ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానంగా ఇచ్చారని, ఆయన మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి విద్యార్థులకు పరీక్షల నిమిత్తం అప్పగించడం జరిగిందని, సురవరం సుధాకర్రెడ్డి జీవితం అంగా ప్రజలకు అంకితం చేశారన్నారు. పేదల పక్షాన నిలిచిన వామపక్ష యోధుడు సురవరం సీపీఎం నాయకులు ఎంఎ గఫూర్ ధనిక కుటుంబంలో పుట్టిన పేదల పక్షాన నిలిచిన వామపక్షయోధుడు సురవరం సుధాకరరెడ్డి అని సీపీఎం సీనియర్ నాయకులు ఎంఎ గఫూర్ కొనియాడారు. కర్నూలు నుండి విద్యార్థి ఉద్యమాలు ప్రారంభించిన సురవరం సుధాకరరెడ్డి జాతీయ స్థాయిలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేశారని, అంతకు ముందు ప్రపంచ యువజన సమాఖ్యకు ఉపాధ్యక్షునిగా పనిచేశారన్నారు. నిత్యం పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండి పోరాటం చేశారన్నారు. ఆయన జీవితం ప్రజలకు సర్వస్వం అంకితం చేశారన్నారు.







**సురవరం గొప్ప నేత మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ :** సురవరం సుధాకర్ రెడ్డి గొప్ప నేత అని ఆయన ఎంతో మంది నేటి తరానికి ఆదర్శప్రాయుడని మాజీ రాజ్యసభసభ్యులు టీజీ వెంకటేష్ కొనియాడారు. పార్టీలు, సిద్ధాంత పరమైన విభేదాలు ఉన్నా, వ్యక్తిగత జీవితంలో ఎంతో ప్రేమగా ఉండే వారన్నారు. నిత్యం పేద, బడుగు బలహీన వర్గాలకు అండగా కార్మిక, కర్షక వర్గాలకు అనుకూలంగా తాను నమ్మిన సిద్దాంతం కోసం చివరి వరకు కట్టుబడిన వ్యక్తి అన్నారు. కర్నూలు నగరం నుండి విద్యార్థి ఉద్యమాలు ప్రారంభించి చివరకు జాతీయస్థాయిలో పార్టీకి ప్రధానకార్యదర్శిగా పనిచేశారని, అటువంటి వ్యక్తికి కర్నూలు నగరంలో సురవరం పేరుచిరస్థాయిగా నిలిచిపోయేలా చేపట్టే ఎటువంటి కార్యక్రమముకైన తనవంత సహాయసహకారాలు అందిస్తానన్నారు.

**ఉద్యమాల యోధుడు సుధాకరరెడ్డి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్య :** విద్యార్థి ఉద్యమాలతోపాటు, కర్నూలు జిల్లాలోని మలగవెళ్ళిలో భూపోరాటం చేసి సుమారు 1100 ఎకరాలకు పేదలకు పంపిణీ చేయడంలో కామ్రేడ్ సురవరం సుధాకర్రెడ్డిది కీలకపాత్ర ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్య అన్నారు. అనంతరం సురవరం సుధాకర్రెడ్డి మిత్రులు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతామాధురి, సీపీఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి సీపీఐ పీ భీమలింగప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ మునెప్ప, ఎస్ లెనిన్ బాబు, సీపీఐ నగర కార్యదర్శి పీ రామక్రిష్ణారెడ్డి, ఎనీయూసీఐ నాయకులు నాగన్న, సీపీఐఎంఎల్ నాయకులు సుంకన్న, బస్తిపాడు రామకృష్ణారెడ్డి, విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, మహిళా సమాఖ్య నాయకురాళ్ళు, బార్ కౌన్సిల్ మెంబర్లు, సుధాకరరెడ్డి మిత్రులు, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ప్రజానాట్యమండలి కళాకారులు పాటలు పాడి అలరించారు.

# వాట్సాప్ స్టేటస్ తెచ్చిన తంటా..

**- టీడిపి నాయకుల ఫోటోలు ఎందుకు పెట్టుకున్నారంటూ దాడి..**

**- టిడిపి వర్గీయులపై వైకాపా వర్గీయుల దాడి.. - వైకాపా కార్యకర్తలపై హత్యా కేసు నమోదు..**



**కోసిగి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

చరవాణిలో ఉండే వాట్సాప్‌లో తెలుగుదేశం పార్టీ నాయకుల ఫోటోలు ఎందుకు పెట్టుకున్నారని టీడిపి వర్గీయులైన నరసరెడ్డి, యంకన్న, నాగిరెడ్డిలపై వైకాపా వర్గీయులైన వాచ్‌మెన్ రాముడు, తమ్మినిగేని హనుమంతు, వాచ్‌మెన్ వెంకటేష్(దొర)తో పాటు నరసప్పలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు ఎస్ఐ హనుమంతరెడ్డి తెలిపారు..ఈ నెల 2వ తేదిన మార్కెట్ యార్డులో ప్రమాణా స్వీకారం జరిగింది..ఈ నేపథ్యంలో కోసిగిగ్రామానికి చెందిన చింతలగేని నర్సా రెడ్డి మార్కెట్‌యార్డు ఛైర్మన్‌గా నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి సమక్షంలో ప్రమాణా స్వీకారం చేయడం జరిగింది..కాగా ఇందుకు సంబందించి ప్రమాణాస్వీకారం ఫోటోలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాఘవేంద్రరెడ్డి ఫోటోలను కూడాటీడీపి వర్గీయులు తమ సెల్‌ఫోన్‌లోని వాట్సాప్‌లో పెట్టుకున్నారు.. అయితే వీటిని చూసిన వైకాపా కార్యకర్తలైన యంకన్న, నాగిరెడ్డి, నరసారెడ్డిలుఓర్వలేక ఈలాంటి ఫోటోలు వాట్సాప్‌లో పెట్టరాదని హెచ్చరించారు..కానీ వారు తమకు ఇష్టం వచ్చిన వారి నాయకులు పెటు ్టకుంటామని చెప్పడంతోఇరు వర్గాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది..దీంతో ఈ నెల 3వ తేదిన రాత్రి పొలం నుండి ఇంటికి వస్తున్న టిడిపి కార్యకర్తలు నాగిరెడ్డి,యంకన్న, నర్సి రెడ్డిలను అడ్డగించి చేతుల్లో ఉన్న కొడవళ్లు, కర్రలతో దాడులకు పాల్పడ్డారు.. అంతేకాక టీడీపీ నాయకుల ఫ్లెక్సిలు వేస్తారా..ఫోన్‌లో నాయకుల ఫోటోలు పెట్టుకుంటారా అంటూ నరసప్ప, రాము, దొర, హనుమంతులు టీడీపీ వారిపై దాడికి దిగారు..దీంతో వారు తీవ్రంగాగాయపడ్డారు..గాయపడిన వారిని కోసిగి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించి ఆదోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు..

**వైకాపా వారిపై హత్యాయత్నం కేసు నమోదు: సిఐ**

ఈ నెల 3వ తేది రాత్రి కోసిగికి చెందిన టీడీపి వర్గీయులైన నరసారెడ్డి, యంకన్న, నాగిరెడ్డిలపై వైకాపా వర్గీయులు వాచ్‌మెన్ రాముడు, తమ్మనిగేనిహనుమంతు, వాచ్‌మెన్ దొర, నరసప్పలు దాడి చేసిన సంఘటనపై వైకాపా వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు కోసిగి సిఐ మంజునాథ్‌తెలిపారు..బాధితులు ఇచ్చిన పిర్యాదు మేరకు వైకాపా వర్గీయులపై నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని వివరించారు..

# ఉత్తమ ఉపాధ్యాయుడుని సన్మానించిన కలెక్టర్



**పత్తికొండ,సెప్టెంబరు 5,ప్రభాతవార్త:**

పత్తికొండ మండలం మారుమూల ప్రాంతమైన పులికొండ గ్రామంలో విద్యార్థుల విధ్యాభివృద్ధికి విశేషంగా కృషిన ప్రాథమిక పాఠశాల ఎస్జీటి ఉపాధ్యాయులు ఎం.మారుతి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతగా ఎంపిక అయ్యారు. శుక్రవారం డాక్టర్.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సంధర్భంగా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం పురస్కారించుకొని కర్నూలు సునయన ఆడిటోరియంలో జిల్లా సర్వోన్నత అధికారి పి.రంజిత్ బాష, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, డీఈవో ఉత్తమ ఉపాధ్యాయుడు మారుతికి సర్వేపల్లి రాధకృష్ణ జ్ఞాపికను, ప్రశంసా పత్రం అందజేసి దుశ్శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయుడుని పలువురు అభినంధించారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని. మర్యాదపూర్వకంగా కలిసిన సింగిల్ విండో చైర్మన్ షాబుద్దీన్



**ఆత్మకూరు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో టిడిపి జెండా పట్టిన ప్రతి నాయకుడికి నామినేటెడ్ పదవుల్లో తప్పనిసరిగా అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కుంజరపు అచ్చం నాయుడు తెలిపారు శుక్రవారం విజయవాడలో మంత్రి నివాసంలో శ్రీశైల నియోజకవర్గం ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు జెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆత్మకూరు సింగిల్ విండోచైర్మన్ బాధ్యతలు చేపట్టిన ఆత్మకూరు షాపుద్దీన్ వెంకటాపురం టిడిపి పార్టీ యువ నాయకులు మండల క్లస్టర్ ఇంచార్జి మహానంది రాజేంద్రారెడ్డి కరివేన గ్రామానికి చెందిన దినకర్ రావులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో మొదటిసారిగా మైనార్టీలకు రాజకీయంగా నామినేటెడ్ పదవుల్లో కీలకమైన పదవి బాధ్యతలు అప్పగించడం హర్షించదగ్గ విషయమని కొనియాడారు రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతూ ఆత్మకూరు వ్యవసాయ శాఖ పరపతి సంఘాన్ని అభివృద్ధి చేసే దిశగా రైతు ఖాతాదారులను అధికంగా పెంచి సొసైటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారని తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అమలు చేసే సబ్సిడీ ఎరువులు విత్తనాలు పంట పొలాలకు సాగునీరు అందించే ఆయిల్ ఇంజన్లు తోపాటు రుణాలు అందిస్తామని తెలియజేశారు నాపై నమ్మకం ఉంచి నామినేటెడ్ పదవుల్లో శ్రీశైలం నియోజకవర్గం లో కీలకమైన బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విద్యాశాఖ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## మంత్రి ఫరూక్, కలెక్టరు డిఇఓల చేతుల మీదుగా..

**: ఉత్తమ ఉపాధ్యాయ ప్రశంసాపత్రాన్ని అందుకున్న సుదర్శన్**



**రుద్రవరం, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

మండలంలోని నాగులవరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సుదర్శన్ శుక్రవారం ఉత్తమఉపాధ్యాయుడిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. నంద్యాలలో శుక్రవారం మంత్రి ఎన్ఎండి.ఫరూక్, జిల్లా కలెక్టరు రాజకుమారి, డిఇఓ జనార్దనరెడ్డిల చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తోటి ఉపాద్యాయులు, గ్రామస్తులు, తదితరులు ఆయనను అభినందించారు.

## మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో వెళదాం

**చాగలమర్రి, సెప్టెంబరు 5, ప్రభాతవార్త**

ఇస్లామిక్ మార్గదర్శకుడు మహమ్మద్‌ప్రవక్త సూచించిన మార్గంలో వెళ్దామని ఇస్లామిక్ మతపెద్దలు తెలిపారు. శుక్రవారం మహమ్మద్‌ప్రవక్త జన్మదినోత్సవం సందర్భంగా పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మతపెద్దలు ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు బోధిస్తూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలకు ఆధ్యాత్మికత ప్రాముఖ్యతను కలిగిన రోజు అని గుర్తు చేశారు. మరణించిన మహమ్మద్ ప్రవక్త జీవితం, ఆయన చేసిన బోధనలు గుర్తు చేసుకున్నారు. కరుణ, దయ, న్యాయం కలిగి ఉండాలని బోధించారు. ప్రవక్త జ్ఞానం మనల్ని ఆనందం విజయంవైపు నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

